వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలనకు కృషి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో సాయిరాం, ఫౌండేషన్ ప్రతినిధులు

బేగంపేట్, మార్చి 13: దివ్య దిశ ఫౌండేషన్ అధ్వర్యంలో వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలన పోస్టర్‌ను గురువారం సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరామ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటికీ వెట్టి చాకిరి కొనసాగుతున్నదని వెట్టి నిర్మూలన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. వెట్టి నిర్మూలన చట్టంపై ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. అందుకే బాండెడ్ లేబర్ (మానవ అక్రమ రవాణా) మానవ అక్రమ రవాణా, బాల కార్మికులను గుర్తించి వారిని హింసకు దోపిడీకి గురికాకుండా జీవించడం కోసం మనందరం వారికి రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్వో, అధికారులు, సంస్థ డైరెక్టర్ ఫిలిప్స్, వలంటీర్లు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చడం బాధ్యత

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి

అమీర్పేట్ మార్చి 13: మండువేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమని సనత్‌నగర్ కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి అన్నారు. సనత్‌నగర్ ఎస్ఆర్టీ క్వార్టర్ల లోని లైబ్రరీ ఎదుట కొంతకాలంగా అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాన్ని జీహెచ్ఎంసీ సిబ్బంది ద్వారా శుభ్రం చేయించి, సొంత ఖర్చులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకుడు స్థానిక యూనివర్సిటీ ఫోటో స్టూడియో యజమాని వెంకట్‌ను అభినందించారు. ఎదుటివారి దాహార్తిని తీర్చడం ఎవరికివారు బాధ్యతగా భావించాలన్నారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ సర్కిల్ ఏఎంఓహెచ్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, ఖలీల్ బేగ్, సనత్‌నగర్ లైబ్రేరియన్ హరిబాబు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదినం

- అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల మధ్య జాగృతి అధ్యక్షురాలి పుట్టిన రోజు వేడుకలు
- సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ఓయూలో ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

దివ్యాంగుడికి మూడు చక్రాల వాహనాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, మార్చి 13: బతుకమ్మ విశిష్ఠతను ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత తెలంగాణ ఆడపడుచు, జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకే దక్కిందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ముషీరాబాద్ జాగృతి నాయకుడు లవకుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలను కవాడిగూడ బండమైసమ్మనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై యువనాయకుడు ముఠా జయసింహతో కలిసి కేక్ కట్‌చేసి చిన్నారులకు పంచిపెట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు విశేషమైన కృషి చేస్తున్నారని అన్నారు. రామ్‌చందర్, ప్రభాకర్, మేకల శ్రీనివాస్, మహేష్, సంతోష్, సూరి, రమణ, రాములు, రాజేష్ పాల్గొన్నారు.

గాంధీనగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ముడారపు రాకేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ జన్మదినం నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత ముఠా నరేష్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. పోతుల శ్రీకాంత్, పున్న సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, శ్రీనివాస్‌గుప్తా, పాశం రవి, జి.యాదగిరి, శ్రీధర్‌రెడ్డి, రాజ్‌కుమార్, అరుణ, శివకుమారి పాల్గొన్నారు.

మూడు చక్రాల స్కూటర్ అందజేత

కవాడిగూడ: ఎమ్మెల్సీ కవిత జన్మదిన సందర్భంగా కవాడిగూడ వికలాంగుడు కృష్ణగౌడ్‌కు ఎమ్మెల్యే గోపాల్, యువ నయకుడు ముఠా జయసింహ మూడు చక్రాల స్కూటర్ అందజేశారు. కార్యక్రమంలో కవాడిగూడ బీఆర్ఎస్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్, దీన్‌దయాల్‌రెడ్డి, వల్లాల శ్రీనివాస్‌యాదవ్, చిత్రాలనగర్ శ్రీహరి, ముచ్చకుర్తి ప్రభాకర్, రాజుయాదవ్, కరికె కిరణ్, వేణు, ప్రవీణ్‌గౌడ్, చాణక్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో ఘనంగా..

ఉస్మానియా యూనివర్సిటీ: ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆర్ట్స్‌కాలేజ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు భారీగా పాల్గొన్నారు.

అడిక్‌మెట్ డివిజన్‌లో..

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ విద్యానగర్ అచ్యుతరెడ్డి మార్గ్‌లో ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై కేక్ కట్ చేశారు. బీఆర్ఎస్ నాయుడు కె.సురేందర్, అనురాధల ఆధ్వర్యంలో పి.పవన్, వికాస్, అబ్బు, రాజు, ఆనంద్, మంగ, కవిత, ప్రియాంక, శైలజ, టైలర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కంటోన్‌మెంట్ రెండో వార్డులో..

బొల్లారం: ఎమ్మెల్సీ కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ రెండో వార్డ్‌లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అర్జున్‌నగర్ బస్తీ అంగన్వాడీ కేంద్రంలో కేకు కట్‌చేసి చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవులపల్లి శ్రీనివాస్, శ్యామ్‌రెడ్డి, నరసింహ, ప్రవీణ్, టీచర్ లలిత పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్

కవయిత్రి మొల్లను ఆదర్శంగా తీసుకోవాలి



కవయిత్రి మొల్ల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రముఖ బీసీ నాయకులు

కవాడిగూడ, మార్చి 13: ఆధ్యాత్మికత, మానవత, మహిళా సాధికారత, ఐక్యతకు నిదర్శనం మొల్ల అని తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నేదునూరి కనకయ్య అన్నారు. నేటి సమాజం మొల్లను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రీయ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్‌పై మొల్ల విగ్రహం వద్ద ఆమె జయంతి ఘనంగా నిర్వహించారు. కనకయ్య మాట్లాడుతూ 15వ శతాబ్దంలో స్వయంగా చదువుకుని సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులో సరళంగా రచించి ఆదర్శంగా నిలిచారన్నారు. భారతీయ సాహిత్య రంగంలో మొల్ల సాహిత్య ప్రభావాన్ని ప్రచారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారికంగా మొల్ల జయంతి వర్ధంతులను నిర్వహించాలన్నారు. కుమ్మర సంఘాల నాయకులు యాదగిరి, వెంకన్న, మువ్వల అశోక్, లక్ష్మీనారాయణ, కామిశెట్టి రాజేందర్, కాసుల జగన్, మల్లేషం, డాక్టర్ రవిశంకర్, దామ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో విద్యార్థి నిరుద్యోగ జేఏసీ నాయకుడు కంభంపాటి సత్యనారాయణ ప్రజాపతి ఆధ్వర్యంలో ఆర్ట్స్‌కళాశాల ఆవరణలో మొల్ల చిత్రపటానికి నివాళులర్పించారు. ముఖ్యఅతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, దునుకు వేలాద్రి, అశోక్ చిట్టిమల్ల, సీతయ్య హాజరయ్యారు. మొల్ల విగ్రహాన్ని పార్లమెంట్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఏదైనా యూనివర్సిటీకి గానీ సాహిత్య అకాడమీకి గానీ పేరు పెట్టాలని కోరారు. గద్దర్ అవార్డుల మాదిరిగా సాహిత్యంలో మొల్ల అవార్డులను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిధ సంఘాల నాయకులు వీరబాబు, బండారి భిక్షపతి, తాడూరి పరమేష్, వలిగొండ నరసింహ, రాచకొండ కృష్ణయ్య, మల్లికంటి వీరన్న, శివానంద్, ఏరుకొండ శ్రీనివాస్ , లింగం గౌడ్, శ్రీనివాస్, నరేష్, భాస్కర్, రమేష్, వెంకన్న, జాణయ్య, సిలివేరు శంకర్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె రవిని పరామర్శించిన డీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

సీనియర్ జర్నలిస్టు పల్లె రవికుమార్‌తో మాట్లాడుతున్న ఫెడరేషన్ నాయకులు

కవాడిగూడ, మార్చి 13: ప్రమాదవశాత్తు జారిపడిన ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమ నేత పల్లె రవికుమార్‌ను పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పరామర్శించారు. అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్ గురువారం ఎల్బీనగర్‌లోని ఆయన నివాసంలో ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుడికాలు మడిమ వద్ద ఎముక విరిగిందని, వెంటనే శస్త్రచికిత్స చేయించుకున్నానని రవికుమార్ తెలిపారు. ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నానని తెలిపారు.

బహుమతులు సాధించిన విద్యార్థులతో వర్సిటీ ఉన్నతాధికారులు

లా విద్యార్థులకు అభినందనలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాలల పోటీలో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించిన ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాల విద్యార్థులను వర్సిటీ ఉన్నతాధికారులు గురువారం అభినందించారు. సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బ్యూరో పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సంయుక్తంగా నూతన నేర చట్టాలపై వీడియో రూపొందించే అంతర్ కళాశాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఓయూ లాకలాశాల విద్యార్థులు ఏడు బహుమతులు సాధించారు. దానితోపాటు ఉత్తమ కళాశాల అవార్డును ఓయూ లా కళాశాల సాధించింది. ఈ కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్‌రెడ్డి, ఓఎస్‌డీ ప్రొఫెసర్ జితేందర్‌నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

సాహిత్య సంపద అందించిన ప్రభాకరశాస్త్రి

సభలో మాట్లాడుతున్న ఆయాచితం శ్రీధర్

ముషీరాబాద్, మార్చి 13: సంస్కృత ఆంధ్ర భాషల్లో సమ పాండిత్య ప్రతిభ కల వేటూరి ప్రభాకరశాస్త్రి తెలుగు జాతికి శాశ్వత సాహిత్య సంపద అందించారని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్ అన్నారు. గురువారం త్యాగరాయ గానసభలో ఎందరో మహానుభావులులో భాగంగా వేటూరి ప్రభాకర శాస్త్రి సంస్మరణ సభ జరిగింది. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ గాయని గాయని శ్రీదేవి, సినీ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ , సంఘసేవకులు పిఎస్ ఎన్.మూర్తి, దేవసేన తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి కరుణ అందరిపై ఉండాలి

అన్నదానం చేస్తున్న కమిటీ ఆలయ చైర్మన్ మురళీముదిరాజ్, సభ్యులు

బొల్లారం, మార్చి 13: అమ్మవారి కరుణ అందరిపై ఉండాలని, మంచి పనులు తలపెట్టేవారికి తప్పకుండా అమ్మవారి దీవెనలు ఉంటాయని లాల్‌బజార్ మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ మురళి ముదిరాజ్ అన్నారు. గురువారం పౌర్ణమిని పురస్కరించుకొని ఆలయంలో పూజలు నిర్వహించారు. మురళి మాట్లాడుతూ ప్రతి పౌర్ణమితోపాటు, అమావాస్య రోజు అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. 300 మందితో ప్రారంభమై సుమారుగా 1200 మందికి పైగా ప్రజలకు అన్నదానం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మధు, రాజేందర్ సింగ్, సుధాకర్, అశోక్, వైల్డ్ గ్యాంగ్ సభ్యులు పాల్గొన్నారు

సైబర్ నేరాలు, మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి

సికింద్రాబాద్ మార్చి13: సైబర్ నేరాలు, మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మధురనగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. సెల్‌ఫోన్లకు సందేశాలు పంపుతూ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని, దీంతో అమాయకులు మోసపోతున్నారని చెప్పారు. ప్రజలకు ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే 100 కాల్ చేయాలని కోరారు. వారాసిగూడ ఇన్‌చార్జి ఎస్‌హెచ్ఓ రమేష్‌గౌడ్ మాట్లాడారు. లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పవన్‌కుమార్‌గౌడ్, కాలనీ అధ్యక్షుడు బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి రాజుసాగర్, సభ్యులు సినీ నిర్మాత బలగం జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు సవరించాలి

ముషీరాబాద్, మార్చి 13: రాష్ట్రంలోని షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ కనీస వేతనాలు సవరించాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. 68 షెడ్యూల్లో ఎంప్లాయిస్ మెంట్లలో వేతనాలను సవరించాలని, హైకోర్టు తీర్పు అమలు చేయాలని చేయాలని కార్మిక సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది. సీఐటీయూ అధ్యక్షుడు చుక్కా రాములు, పాలడుగు భాస్కర్, ఏఐటీయూసీ బాలరాజు, ఐఎఫ్‌టీయూ అనురాధ, కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు యూసుఫ్, సీఐటీయూ భూపాల్, హెచ్ఎంఎస్ రామారావు, ఐఎన్‌టీయూసీ నాయకుడు బోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిస్మెంట్‌లోని ఐదు రంగాలకు గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే గెజిట్ చేయాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాగారం ప్రశాంత్

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చేర్చినట్లుగా నిధులను కేటాయించాలని సూచించారు. ఓయూ ఆర్ట్స్‌కళాశాలలోని న్యూసెమినార్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన 15 నెలలుగా విద్యా రంగానికి నిధులు లేకపోవడంతో నాసిరకం భోజనాల వల్ల గురుకులాల్లో చదువుతున్న 58 విద్యార్థులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో విద్యార్థులను ఎవరెస్టు శిఖరం ఎక్కిస్తే, రేవంత్‌రెడ్డి పాలనలో విద్యార్థులను పాడెలు ఎక్కిస్తున్నారని దుయ్యబట్టారు. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ.50 లక్షల నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఓయూకు రూ.వెయ్యి, ఇతర వర్సిటీలకు అదనంగా రూ.వంద కోట్లు కేటాయించాలన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

సమస్యలు పరిష్కరించండి

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది: అసోసియేషన్ ప్రతినిధులు పరిపాలన భవనంలో వర్సిటీ ఉన్నతాధికారులతో గురువారం సమావేశం అయ్యారు. అనంతరం వారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా వర్సిటీలో పనిచేస్తున్నా తమకు అరకొర వేతనాలు లభిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో నగరంలో జీవించడం భారంగా ఉందని వాపోయారు. తక్షణమే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను సావధానంగా విన్న అధికారులు సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారని చెప్పారు.

మాదిగలకు న్యాయం చేసే బాధ్యత రేవంత్‌దే

సీతాఫల్‌మండి చౌరస్తాలో ధర్నాలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు

సికింద్రాబాద్ మార్చి 13: సీతాఫల్‌మండి చౌరస్తా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మెస్పీ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ, జాతీయ అధికార ప్రతినిధి బొర్రా భిక్షపతి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జెడ్పీటీసీ స్థాయి నుంచి సీఎం వరకు తన ఎదుగుదలకు కారణం మాదిగలే అని అనేక సభల్లో మాట్లాడిన రేవంత్‌రెడ్డి నేడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకువచ్చి న్యాయం చేయడాన్ని తన నైతిక బాధ్యతగా గుర్తించాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ చట్టం తీసుకురాకముందే గ్రూప్స్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షా ఫలితాలు విడుదల చేసి మరోసారి రేవంత్ ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసిందన్నారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. నాయకులు నందరం సీతారాం, వేణుగోపాల్, శివప్రసాద్, యాదగిరి, విజయకుమార్, కొప్పుల సాయికుమార్, సూరారం సుజాత, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాలు ఆపాలి

బన్సీలాల్‌పేట్: వర్గీకరణ పూర్తి చేయకుండా ఉద్యోగ నియామకాలు ఆపాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మాచర్ల ప్రభాకర్ అధ్యక్షతన బన్సీలాల్‌పేట్ లోని అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాల వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఉద్యోగ నియమకాల ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, లేదంటే మాదిగ నిరుద్యోగుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. నాయకులు నరసింహ, ఉపేందర్, శంకరయ్య, డి.సుదర్శన్‌బాబు, కృష్ణ, లక్ష్మీపతి, విజయ్‌శంకర్, దేశపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

వర్గీకరణ జరిగే వరకూ పోరాటం..

ఉస్మానియా యూనివర్సిటీ: ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు తమ పోరాటం ఆపబోమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ స్పష్టం చేశారు. రేవంత్ పాలనలో మాలలకు ఉద్యోగాలు ఇస్తూ మాదిగలను అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. ఓయూలో ఎంఎస్ఎఫ్ దీక్షా శిబిరాన్ని తొలగించడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. మాదిగల ఉద్యమాన్ని అణచివేసే నియంతృత్వ విధానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే మానుకోవాలని హితవు పలికారు. ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఓయూలో భారీ ర్యాలీ నిర్వహించారు. గోవిందు నరేష్, బీఎంఆర్పీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సోమశేఖర్ మాట్లాడుతూ వర్గీకరణ కోసం మాదిగలు శాంతియుతంగా, ప్రజాస్వామికంగా దీక్షలు చేసుకుంటుంటే పోలీసుల ద్వారా అరెస్టులు చేయిస్తూ ప్రభుత్వం హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటను తప్పిన సీఎంకు పరిపాలించే అర్హత లేదన్నారు. దీక్షా శిబిరాన్ని తొలగించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. అణచివేత చర్యల ద్వారా మాదిగల ఉద్యమాన్ని రేవంత్ అడ్డుకోలేరని, వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

బీఎస్ఎఫ్ మహాసభ విజయవంతం చేయండి

రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ: బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ (బీఎస్ఎఫ్) ఐదో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బీఎస్ఎఫ్‌రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ పిలుపునిచ్చారు. గ్రేటర్ అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో మహాసభ కరపత్రాన్ని ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో గురువారం ఆవిష్కరించారు. బోరెల్లి మాట్లాడుతూ మార్చి 15న భారతదేశ బహుజన సిద్ధాంతకర్త, బీఎస్పీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షీరాం జయంతిని పురస్కరించుకుని మహాసభను నిర్వహించ తలపెట్టినట్లు చెప్పారు. ఆర్ట్స్ కాలేజీ న్యూసెమినార్ హాల్లో నిర్వహించనున్న సభకు రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మహిళా శిరోమణి అవార్డుల ప్రదానం

పురస్కార గ్రహీతులతో వేణుగోపాల చారి

ముషీరాబాద్, మార్చి 13: శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో వివిధ రంగాల మహిళ ప్రముఖులకు మహిళా శిరోమణి అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళా శిరోమణి అవార్డులను ప్రధాన చేశారు. లంక లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డిప్యూటీ జనరల్ మేనేజర్ చక్రపాణి, కెనరా బ్యాంక్ డీజీఎంపీ మాలిని, వేముల రాధిక సురేందర్ రెడ్డి, రజిత, సంస్థ స్థాపకులు జి కృష్ణ, ఎంవి సుబ్రహ్మణ్యం, బుర్ర మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు,